
శ్రీ మహాగణాధిపతయే నమః   శ్రీ గురుభ్యో నమః   శ్రీ మహాసరస్వత్యై నమః



శ్రీ ప్రణవపీఠాధీశులు, అభినవశుక,

ప్రవచననిధి, త్రిభాషామహాసహస్రావధాని, పూజ్య గురువులు

బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురువులు అందించిన

# శ్రీ వరలక్ష్మీవ్రత పూజావిధానం

శ్రావణమాసం ఆడవారికి ఎంతో విశేషమైన మాసము. ఈ మాసంలో మంగళగౌరీ పూజలు, లక్ష్మీదేవి పూజలను విశేషంగా చేస్తారు. సాధారణంగా పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారము, వయోభేదం లేకుండా స్త్రీలందరూ ఈ పూజను ఆచరిస్తారు. ఆ రోజున వీలుకానివారు ఏదైనా శుక్రవారం నాడు కూడా ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు.

సుఖ సౌభాగ్యాలను, సత్సంతానమును, వివాహప్రాప్తిని, అనుకూల దాంపత్యాన్ని, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను అమ్మవారు ప్రసాదిస్తారు.

## వరలక్ష్మీ వ్రత పూజా విధానము

శ్రీ మహాగణాధిపతయే నమః | శ్రీ మహా సరస్వత్యై నమః | శ్రీ గురుభ్యో నమః | హరిః ఓం ||

శ్లో|| శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం | ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ||

శ్లో|| సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం | అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరాం ||

శ్లో|| గురవే సర్వ లోకానాం భిషజే భవ రోగిణాం | నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః ||

శ్లో|| జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిం | ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మహే ||

శ్లో|| గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః | గురుస్సాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ||

మాతృదేవోభవ | పితృదేవోభవ |

శ్లో|| లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం దాసీభూత సమస్తదేవ వనితాం లోకైకదీపాంకురామ్ |

శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్ ||

## అయం ముహూర్త స్సుముహూర్తో అస్తు ఏతత్ సుముహూర్త కాలే సూర్యాదీనాం నవానాం గ్రహాణాం అత్యంత ఆనుకూల్య ఫలసిద్ధిరస్తు

శ్లో ॥ అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపివా । యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ॥

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః ॥

**ఆచమనము:**

1.ఓం కేశవాయ నమః | 2. ఓం నారాయణాయ నమః | 3. ఓం మాధవాయ నమః

కేశవ నామములు:

4. ఓం గోవిందాయ నమః
5. ఓం విష్ణవే నమః
6. ఓం మధుసూదనాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః
8. ఓం వామనాయ నమః
9. ఓం శ్రీధరాయ నమః
10. ఓం హృషీకేశాయ నమః
11. ఓం పద్మనాభాయ నమః
12. ఓం దామోదరాయ నమః
13. ఓం సంకర్షణాయ నమః
14. ఓం వాసుదేవాయ నమః
15. ఓం ప్రద్యుమ్నాయ నమః
16. ఓం అనిరుద్ధాయ నమః
17. ఓం పురుషోత్తమాయ నమః
18. ఓం అధోక్షజాయ నమః
19. ఓం నారసింహాయ నమః
20. ఓం అచ్యుతాయ నమః
21. ఓం జనార్దనాయ నమః
22. ఓం ఉపేంద్రాయ నమః
23. ఓం హరయే నమః
24. ఓం శ్రీ కృష్ణాయ నమః

**ఘంటానాదం:**

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థన్తు రక్షసాం | కురు ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనం !!

**దీపారాధనం:**

శ్లో ॥ సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియం | గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహా ॥

గంధ పుష్పాక్షతాన్ సమర్పయామి ॥

**దైవ ప్రార్థన:**

శ్లో॥ యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా। తయోస్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళమ్ ॥

శ్లో॥ లాభస్తేషాం జయస్తేషాం కుత స్తేషాం పరాభవః। యేషామిందీవరశ్యామో హృదయస్థో జనార్దనః ॥

శ్లో॥ ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్। లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ॥

శ్లో॥ సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే । శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోఽస్తుతే ॥

శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః । ఉమా మహేశ్వరాభ్యాం నమః । వాణీహిరణ్యగర్భాభ్యాం నమః । శచీపురందరాభ్యాం నమః । అరుంధతీవసిష్ఠాభ్యాం నమః । శ్రీ సీతారామాభ్యాం నమః । సర్వేభ్యో మహాజనేభ్యో బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో నమో నమః । అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు।

భూతోచ్చాటనం / భూశుద్ధి:

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః । ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ।

ప్రాణాయామం:

శ్లో ॥ అంగుళ్యాగ్రే నాసికాగ్రే సంపీడ్యం పాపనాశనం । ప్రాణాయామ మిదం ప్రోక్తం ఋషిభిః పరికల్పితం ॥

సంకల్పం:

మమ ఉపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహ కల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమాన ... సంవత్సరే, దక్షిణాయనే, వర్ష ఋతౌ, శ్రావణమాసే ... పక్షే ... తిథౌ, భృగువాసరే ... నక్షత్రే ... యోగే ... కరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ అస్మాకం సహకుటుంబానాం, క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్యఫల అవాప్త్యర్థం, వర్షే వర్షే ప్రయుక్తాం వరలక్ష్మీముద్దిశ్య, వరలక్ష్మీ ప్రీత్యర్థం, భవిష్యోత్తరపురాణకల్పోక్తప్రకారేణ యావచ్ఛక్తి ధ్యాన ఆవాహనాదిషోడశోపచారపూజాం కరిష్యే, తదంగత్వేన కలశ పూజాం కరిష్యే. ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే, తదంగ కలశారాధనం కరిష్యే.

కలశే గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య

శ్లో ॥ కలశస్యముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః । మూలే తత్రస్థితో బ్రహ్మ మధ్యేమాతృగణాస్స్మృతాః ॥
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా । ఋగ్వేదోఽథయజుర్వేద స్సామవేదోహ్యథర్వణః ।
అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥

శ్లో ॥ గంగేచ యమునే కృష్ణే, గోదావరి సరస్వతి । నర్మదే సింధు కావేర్యౌ జలేస్మిన్ సన్నిధిం కురు ॥

ఆయాంతు దేవ పూజార్థం మమ దురిత క్షయకారకాః, కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య.

దేవం సంప్రోక్ష్య , ఆత్మానం చ సంప్రోక్ష్య.

## శ్రీ మహాగణపతి పూజ (తయారుచేసుకున్న పసుపు గణపతికి)

శ్లో ॥ సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః । లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ॥
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః । వక్రతుండః శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః
షోడశైతాని నామాని యః పఠేత్ శృణుయాదపి । విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా


YouTube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

https://srivaddipartipadmakar.org/

సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే ||

శ్రీ మహాగణాధిపతిం సాంగం సాయుధం సవాహనం సశక్తి పత్నీపుత్ర పరివార సమేతం

అస్మిన్ బింబే శ్రీమహాగణాధిపతి మావాహయామి స్థాపయామి పూజయామి ||

ప్రాణప్రతిష్ఠ:

శ్లో || శిర శ్రోత్రం తథా నాసా మోష్ఠం జిహ్వాం తథైవ చ | కంఠం కుక్షించ హృదయం కటి బాహూ తథాంగులీన్ |

ఊరూ జానూ చ పాదాంతం తత్తన్న్యాసం వినిర్దిశేత్ ||

శ్లో || దేవి! సర్వ జగత్ పూజ్యే! సర్వజగన్నాథ యావత్పూజావసానకం |

తావత్త్వం ప్రీతిభావేన బింబేఽస్మిన్ సన్నిధిం కురు ||

శ్రీ మహాగణాధిపతయే నమః | స్థిరో భవ | వరదో భవ | సుముఖో భవ | సుప్రసన్నో భవ | స్థిరాసనం కురు ||

ధ్యానం:

శ్లో || వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ | నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా ||

శ్రీమహాగణాధిపతయేనమః ధ్యాయామి. ధ్యానం సమర్పయామి.

శ్రీమహాగణాధిపతయేనమః ఆవాహయామి . ఆసనం సమర్పయామి.

శ్రీమహాగణాధిపతయేనమః పాదయోః పాద్యం సమర్పయామి.

శ్రీమహాగణాధిపతయేనమః హస్తయోరర్ఘ్యం సమర్పయామి.

శ్రీమహాగణాధిపతయేనమః ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

శ్రీమహా గణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి, స్నానానంతరం ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి

శ్రీమహా గణాధిపతయే నమః వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి

శ్రీమహా గణాధిపతయే నమః . యజ్ఞోపవీతార్థం అక్షతాన్ సమర్పయామి ..

శ్రీమహా గణాధిపతయే నమః . శ్రీ గంధాన్ ధారయామి ..

శ్రీమహా గణాధిపతయే నమః . అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి .

అక్షతైః పూజయామి.. పుష్పైః పూజయామి..

ఓం సుముఖాయ నమః. ఓం ఏకదంతాయ నమః. ఓం కపిలాయ నమః.

ఓం గజకర్ణకాయ నమః. ఓం లంబోదరాయ నమః. ఓం వికటాయ నమః.

ఓం విఘ్నరాజాయ నమః. ఓం గణాధిపాయ నమః. ఓం ధూమకేతవే నమః.

ఓం గణాధ్యక్షాయ నమః. ఓం ఫాలచంద్రాయ నమః. ఓం గజాననాయ నమః.

ఓం వక్రతుండాయ నమః. ఓం శూర్పకర్ణాయ నమః. ఓం హేరంబాయ నమః.

ఓం స్కంద పూర్వజాయ నమః. ఓం శ్రీ మహాగణాధిపతయే నమః. నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి.

ధూపం: శ్లో || వనస్పత్యుద్భవైర్దివ్యైర్నానాగంధైస్సుసంయుతః | ఆఘ్రేయస్సర్వదేవానాం ధూపో ఽయం ప్రతి గృహ్యతాం ||

శ్రీ మహాగణాధిపతయే నమః . ధూపమాఘ్రాపయామి

దీపం: శ్లో || సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియం | గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహా ||

శ్రీ మహాగణాధిపతయే నమః . దీపం దర్శయామి .

ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ..

నైవేద్యం: శ్లో || అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపివా | యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః ||

ప్రోక్ష్య, పరిషిచ్య, అమృతమస్తు, శ్రీ మహాగణాధిపతయే నమః . గుడ సహిత మధుర ఫలం నివేదయామి .

ప్రాణాయ నమః | అపానాయ నమః | వ్యానాయ నమః | ఉదానాయ నమః | సమానాయ నమః ||

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, ఉత్తరాపోశనం సమర్పయామి . హస్తౌ ప్రక్షాళయామి . పాదౌ ప్రక్షాళయామి .

ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి ..

తాంబూలం: శ్లో || పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతం | ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ||

శ్రీ మహాగణాధిపతయేనమః తాంబూలం సమర్పయామి .

తాంబూల చర్వణానంతరం ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి .

కర్పూర నీరాజనం: శ్లో || మంగళం విఘ్నరాజాయ మంగళం హరసూనవే |

మంగళం శూర్పకర్ణాయ ఏకదంతాయ మంగళం ||

శ్రీ మహాగణాధిపతయేనమః . కర్పూర ఆనంద మంగళ దివ్యనీరాజనం దర్శయామి .

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి .

మంత్ర పుష్పం:

శ్లో || సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః | లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ||
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః | వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబస్కందపూర్వజః ||
షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి . విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమేతథా ||
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే .

శ్రీ మహాగణాధిపతయే నమః . దివ్యసువర్ణ మంత్రపుష్పం సమర్పయామి ..

ప్రదక్షిణం: శ్లో || యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ | తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ||

పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః | త్రాహి మాం కృపయా దేవ శరణాగతవత్సల ||

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ . తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప ..

శ్రీ మహాగణాధిపతయే నమః . ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి ..

పునః పూజాం కరిష్యే


YouTube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

ఛత్రమాచ్ఛాదయామి . చామరాభ్యాం వీచయామి . నృత్యం దర్శయామి . గీతం శ్రావయామి .

ఆందోళికానారోహయామి . అశ్వానారోహయామి . గజానారోహయామి .

సమస్త రాజోపచార, దేవోపచార, భక్త్యుపచార, శక్త్యుపచార, మంత్రోపచార,

తంత్రోపచార పూజాం సమర్పయామి

శ్లో || యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు | న్యూనం సంపూర్ణతాం యాతిసద్యో వందే గణాధిపం ||

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప | యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తు తే ||

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా భగవాన్ సర్వాత్మకః శ్రీమహాగణాధిపతి స్సుప్రీతస్సుప్రసన్నో వరదోభూత్వా,

ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్తు ఇతి భవంతో బ్రువంతు, ఉత్తరే శుభకర్మణి అవిఘ్నమస్తు ||

పుష్పాక్షత ప్రసాదం: శ్లో || విఘ్నేశ్వరాయ వరదాయ గణేశ్వరాయ సర్వేశ్వరాయ శుభదాయ సురేశ్వరాయ |

విద్యాధరాయ వికటాయ వామనాయ భక్త ప్రసన్న వరదాయ నమోஉస్తుతే ||

శ్రీ మహాగణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ||

ఉద్వాసనం : శ్లో || గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థానం పరమేశ్వర | యత్ర బ్రహ్మాదయో దేవాస్తత్ర గచ్ఛ గణాధిప ||

శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి || శోభనార్థే క్షేమాయ పునరాగమనాయ చ ||

ఓం శాంతిః శాంతిః శాంతిః ||

# వరలక్ష్మీదేవి షోడశోపచారపూజ

(మళ్ళీ ఆచమనం చేసి, అక్షతలు వాసన చూసి ఎడమచేతివైపు వేసి సంకల్పం చెప్పుకోవాలి.)

## పునః సంకల్పం

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ పురుషార్థ ఫలసిద్ధ్యర్థం సత్సంతాన సౌభాగ్య ఫలావాప్త్యర్థం శ్రీవరలక్ష్మీదేవతా ముద్దిశ్య శ్రీవరలక్ష్మీదేవతా ప్రీత్యర్థం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యానావాహనాది అష్టోత్తరశతనామ పూజాం కరిష్యే.

ప్రాణప్రతిష్ఠ: మీరు పూజ చేసుకునేందుకు అమ్మవారి స్వరూపంగా సిద్ధం చేసుకున్న కలశం

శ్లో|| శిర శ్రోత్రం తథా నాసామోష్ఠం జిహ్వాం తథైవ | కంఠం కుక్షించ హృదయం కటి బాహూ తథాంగులీన్ |

ఊరూ జానూ చ పాదాంతం తత్తన్న్యాసం వినిర్దిశేత్ ||

శ్లో|| స్వామిని సర్వజగన్నాథే యావత్పూజావసానకం | తావత్త్వం ప్రీతిభావేన కుంభేஉస్మిన్ సన్నిధిం కురు ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః | స్థిరా భవ | వరదా భవ | సుముఖీ భవ | సుప్రసన్నా భవ | స్థిరాసనం కురు ||

ధ్యానం: శ్లో|| పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే | నారాయణప్రియే దేవి! సుప్రీతా భవ సర్వదా ||

శ్లో|| క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే | సుస్థిరా భవ మే గేహే సురాసుర నమస్కృతే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ధ్యాయామి || ధ్యానం సమర్పయామి.

ఆవాహనం: శ్లో|| సర్వమంగళ మాంగళ్యే విష్ణువక్షఃస్థలాలయే | ఆవాహయామి దేవీ త్వాం సుప్రీతా భవ సర్వదా ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆవాహయామి | ఆవాహనార్థం అక్షతాన్ సమర్పయామి ||

సింహాసనం: శ్లో|| సూర్యాయుత నిభస్ఫూర్తి స్ఫురద్రత్నవిభూషితే | సింహాసనమిదం దేవీ స్థీయతాం సురపూజితే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః రత్నసింహాసనం సమర్పయామి | సింహాసనార్థం అక్షతాన్ సమర్పయామి ||

అర్ఘ్యం: శ్లో|| శుద్ధోదకం చ పాత్రస్థం గంధ పుష్పాది మిశ్రితం | అర్ఘ్యం దాస్యామి తే దేవీ గృహ్యతాం హరివల్లభే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అర్ఘ్యం సమర్పయామి

పాద్యం: శ్లో|| సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవం | పాద్యం గృహాణ దేవీ త్వం సర్వదేవ నమస్కృతే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పాద్యం సమర్పయామి ||

ఆచమనీయం: శ్లో|| సువర్ణ కలశానీతం చందనాగరు సంయుతం | గృహాణాచమనం దేవీ మయాదత్తం శుభప్రదే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆచమనీయం సమర్పయామి ||

పంచామృత స్నానం: శ్లో|| పయోదధి ఘృతోపేతం శర్కరామధు సంయుతం |

పంచామృతస్నానమిదం గృహాణ కమలాలయే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పంచామృతస్నానం సమర్పయామి ||

శుద్ధోదకస్నానం: శ్లో|| గంగాజలం మయాఽఽనీతం మహాదేవశిరఃస్థితం | శుద్ధోదక స్నానమిదం గృహాణ విధుసోదరి ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః శుద్ధోదక స్నానం సమర్పయామి || స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి |

వస్త్రయుగ్మం: శ్లో|| సురార్చితాంఘ్రి యుగళే దుకూలవసనప్రియే | వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ సురపూజితే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః వస్త్రయుగ్మం సమర్పయామి ||

ఆభరణాని: శ్లో|| కేయూర కంకణా దివ్యే హార నూపుర మేఖలాః | విభూషణాన్య మూల్యాని గృహాణ ఋషిపూజితే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆభరణాని సమర్పయామి ||

మాంగళ్యం: శ్లో|| తప్తహేమకృతం దేవీ మాంగల్యం మంగళప్రదం | మయా సమర్పితం దేవి! గృహాణ త్వం శుభప్రదే||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః మాంగల్యం సమర్పయామి ||

గంధం: శ్లో|| కర్పూరాగరు కస్తూరి రోచనాదిభిరన్వితం | గంధం దాస్యామ్యహం దేవి ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః గంధాన్ ధారయామి ||

అక్షతాన్: శ్లో|| అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ | హరిద్రా కుంకుమోపేతాన్ గృహ్యతామబ్ధిపుత్రికే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అక్షతాన్ సమర్పయామి

పుష్పపూజ: శ్లో|| మల్లికా జాజికుసుమైః చంపకైర్వకుళైరపి | శతపత్రైశ్చ కల్హారైః పూజయామి హరిప్రియే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పుష్పైః పూజయామి ||

అథాంగపూజ: పువ్వులు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి.

ఓం చంచలాయై నమః - పాదౌ పూజయామి, ఓం చపలాయై నమః - జానునీ పూజయామి, ఓం పీతాంబరాయైనమః - ఊరూ పూజయామి, ఓం కమలవాసిన్యైనమః - కటిం పూజయామి, ఓం పద్మాలయాయైనమః - నాభిం పూజయామి, ఓం మదనమాత్రేనమః - స్తనౌ పూజయామి, ఓం కంబుకంఠ్యై నమః - కంఠం పూజయామి, ఓం సుముఖాయైనమః - ముఖం పూజయామి, ఓం సునేత్రాయైనమః – నేత్రే పూజయామి, ఓం రమాయై నమః - కర్ణౌ పూజయామి, ఓం కమలాయై నమః - శిరః పూజయామి, ఓం శ్రీ వరలక్ష్మ్యైనమః - సర్వాణ్యంగాని పూజయామి ||

(ఆ తరువాత పుష్పాలతో అమ్మవారిని అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

## శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి

1. ఓం ప్రకృత్యై నమః
ఓం వికృత్యై నమః
ఓం విద్యాయై నమః
ఓం సర్వభూతహితప్రదాయై నమః
ఓం శ్రద్ధాయై నమః
ఓం విభూత్యై నమః
ఓం సురభ్యై నమః
ఓం పరమాత్మికాయై నమః
ఓం వాచే నమః
ఓం పద్మాలయాయై నమః | 10
11. ఓం పద్మాయై నమః
ఓం శుచయే నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం సుధాయై నమః
ఓం ధన్యాయై నమః
ఓం హిరణ్మయ్యై నమః
ఓం లక్ష్మ్యై నమః
ఓం నిత్యపుష్టాయై నమః
ఓం విభావర్యై నమః | 20
21. ఓం అదిత్యై నమః
ఓం దిత్యై నమః
ఓం దీప్తాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వసుధారిణ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం కాంతాయై నమః
ఓం కామాక్ష్యై [క్షమాయై] నమః
ఓం క్షీరోద[క్రోధ] సంభవాయై నమః
ఓం అనుగ్రహప్రదాయై నమః | 30
31. ఓం బుద్ధ్యై నమః
ఓం అనఘాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం అశోకాయై నమః
ఓం అమృతాయై నమః
ఓం దీప్తాయై నమః
ఓం లోకశోకవినాశిన్యై నమః
ఓం ధర్మనిలయాయై నమః
ఓం కరుణాయై నమః
ఓం లోకమాత్రే నమః | 40


YouTube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

41. ఓం పద్మప్రియాయై నమః
ఓం పద్మహస్తాయై నమః
ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః
ఓం పద్మోద్భవాయై నమః
ఓం పద్మముఖ్యై నమః
ఓం పద్మనాభప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మమాలాధరాయై నమః
ఓం దేవ్యై నమః | 50
51. ఓం పద్మిన్యై నమః
ఓం పద్మగంధిన్యైనమః
ఓం పుణ్యగంధాయై నమః
ఓం సుప్రసన్నాయై నమః
ఓం ప్రసాదాభిముఖ్యైనమః
ఓం ప్రభాయై నమః
ఓం చంద్రవదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్రసహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః | 60
61. ఓం చంద్రరూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతలాయై నమః
ఓం ఆహ్లాదజనన్యై నమః
ఓం పుష్ట్యైనమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః | 70
71. ఓం తుష్ట్యై నమః
ఓం దారిద్రనాశిన్యై నమః
ఓం ప్రీతిపుష్కరిణ్యైనమః
ఓం శాంత్యై నమః
ఓం శుక్లమాల్యాంబరాయై నమః
ఓం శ్రియై నమః
ఓం భాస్కర్యై నమః
ఓం బిల్వనిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యైనమః | 80
81. ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓం హేమమాలిన్యై నమః
ఓం ధనధాన్యకర్యై నమః
ఓం సిద్ధయే నమః
ఓం స్త్రైణసౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశ్మ గతానందాయై నమః
ఓం నందాయై నమః | 90
91. ఓం వరలక్ష్మ్యై నమః
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్రతనయాయై నమః
ఓం జయాయై నమః
ఓం మంగళాదేవ్యై నమః
ఓం విష్ణువక్షఃస్థలస్థితాయై నమః


You Tube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

https://srivaddipartipadmakar.org/

ఓం విష్ణుపత్న్యై నమః

ఓం ప్రసన్నాక్ష్యై నమః | 100

101. ఓం నారాయణసమాశ్రితాయై నమః

ఓం దారిద్ర్యధ్వంసిన్యై నమః

ఓం దేవ్యై నమః

ఓం సర్వోపద్రవవారిణ్యై నమః

ఓం నవదుర్గాయై నమః

ఓం మహాకాళ్యై నమః

ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః

ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః

ఓం భువనేశ్వర్యై నమః |108|

ఓం శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమో నమః నానా విధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి. అష్టోత్తరశతనామ పూజాం సమర్పయామి.

ధూపం: శ్లో || వనస్పత్యుద్భవైర్దివ్యైర్నానాగంధైస్సుసంయుతః | ఆఘ్రేయస్సర్వదేవానాం ధూపోఽ యం ప్రతి గృహ్యతాం ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ధూపమాఘ్రాపయామి ||

దీపం: శ్లో || సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియం | గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహా ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః దీపం దర్శయామి ||

నైవేద్యం: శ్లో|| నైవేద్యం షడ్రసోపేతం దధి మధ్వాజ్య సంయుతం | నానాభక్ష్యఫలోపేతం గృహాణ హరివల్లభే ||

శ్లో || అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతోఽపివా | యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః || ప్రోక్ష్య, పరిషిచ్య, అమృతమస్తు,

శ్రీ వరలక్ష్మీ దేవ్యై నమః నైవేద్యం సమర్పయామి || భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్య సహిత షడ్రసోపేత నైవేద్యం

సమర్పయామి, ఆర్ద్రముద్గ, గుడోదకం సమర్పయామి,

ప్రాణాయ నమః | అపానాయ నమః | వ్యానాయ నమః | ఉదానాయ నమః | సమానాయ నమః ||

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

ఉత్తరాపోశనం సమర్పయామి. హస్తౌ ప్రక్షాళయామి. పాదౌ ప్రక్షాళయామి. ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి ..

పానీయం: ఘనసార సుగంధేన మిశ్రితం పుష్పవాసితం | పానీయం గృహ్యతాం దేవీ శీతలం సుమనోహరం ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పానీయం సమర్పయామి ||

తాంబూలం: పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతం | ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః తాంబూలం సమర్పయామి ||

తాంబూలచర్వణానంతరం ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి || నమస్కరోమి ||

నీరాజనం: నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం | తుభ్యం దాస్యామ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆనందకర్పూర నీరాజనం దర్శయామి ||

నీరాజనానంతరం ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి ||

మంత్రపుష్పం:పద్మాసనే పద్మకరే సర్వలోకైకపూజితే | నారయణప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా ||

https://youtube.com/c/BrahmasriVaddipartiPadmakarOfficial

Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః మంత్రపుష్పం సమర్పయామి ||

తోరగ్రంధి పూజ: తోరాలను అమ్మవారి వద్ద పెట్టి అక్షతలతో ఈ క్రింది విధంగా పూజ చేయాలి.

ఓం కమలాయైనమః - ప్రథమ గ్రంథిం పూజయామి,

ఓం రమాయైనమః - ద్వితీయ గ్రంథిం పూజయామి,

ఓం లోకమాత్రేనమః - తృతీయ గ్రంథిం పూజయామి,

ఓం విశ్వజనన్యైనమః - చతుర్థ గ్రంథిం పూజయామి,

ఓం మహాలక్ష్మ్యై నమః - పంచమ గ్రంథిం పూజయామి,

ఓం క్షీరాబ్ధితనయాయై నమః - షష్ఠ గ్రంథిం పూజయామి,

ఓం విశ్వసాక్షిణ్యై నమః - సప్తమ గ్రంథిం పూజయామి,

ఓం చంద్రసోదర్యైనమః - అష్టమ గ్రంథిం పూజయామి,

ఓం శ్రీ వరలక్ష్మ్యై నమః - నవమ గ్రంథిం పూజయామి.

ఇప్పుడు అమ్మవారి కలశమునకు తోరం కట్టి, మీ కుడిచేతికి కూడ ఈ క్రింది శ్లోకంతో చదువుతూ తోరం కట్టుకోవాలి.

బధ్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం | పుత్రపౌత్రాభివృద్ధించ సౌభాగ్యం దేహిమే రమే ||

## వరలక్ష్మీవ్రతకథాప్రారంభము (సంస్కృత శ్లోకాలతో)

కైలాసశిఖరే రమ్యే నానాగణనిషేవితే, మన్దార విటపిప్రాంతే నానామణివిభూషితే.

1. పాటలాశోకపున్నాగ ఖర్జూరవకుళాన్వితే , కుబేరవరుణేంద్రాది దిక్పాలైశ్చ సమావృతే.

2. నారదాగస్త్య వాల్మీకి పరాశర సమావృతే, రత్నపీఠే సుఖాసీనం శంకరమ్ లోకశంకరమ్.

3. పప్రచ్ఛ 'గౌరీ' సంతుష్టా లోకానుగ్రహకామ్యయా, గౌరీ; భగవన్ సర్వలోకేశ సర్వభూత హితే రత.

4. యద్రహస్యమిదం పుణ్యం తదాచక్ష్వ మమానఘ, ఈశ్వరః; వ్రతానాముత్తమంనామ సర్వసౌభాగ్య కారణమ్.

5. సర్వసంపత్ప్రదం శీఘ్రం పుత్రపౌత్ర ప్రవర్ధనం, వరలక్ష్మీవ్రతం నామ వ్రతమస్తి మనోహరమ్.

6. శుక్లే శ్రావణికే మాసే పూర్ణిమోపాంత్య భార్గవే, యదాతు నారీ వర్తేత వ్రతే తస్యాః ఫలం శృణు.

7. గౌరీ; విధినా కేన కర్తవ్యం తత్ర కా నామ దేవతా, కయా చారాధితా పూర్వం సాభూత్సంతుష్టమానసా.

8. ఈశ్వరః; వరలక్ష్మీవ్రతం పుణ్యం వక్ష్యామి శృణు పార్వతి, కుండినం నామ నగరం సర్వమండన మండితమ్.

9. హేమ ప్రాకార సంయుక్తం చామీకరగృహోజ్జ్వలం, తత్రాభూద్బ్రాహ్మణీ కాచిన్నామ్నా చారుమతీ శ్రుతా.

10. పతిభక్తిరతా సాధ్వీ శ్వశ్రూశ్వశుర యోర్మతా, కళావతీ సా విదుషీ సతతం మంజుభాషిణీ.

11. తస్యాః ప్రసన్న చిత్తాయా లక్ష్మీః స్వప్న గతా తదా, ఏహి కల్యాణి భద్రం తే వరలక్ష్మీః సమాగతా.

12. నభోమాసే పూర్ణిమాయాం నాతిక్రాంతే భృగోర్దినే, మత్పూజా తత్ర కర్తవ్యా వరం దాస్యామి కాంక్షితమ్.

13. ఇత్యుక్తాం వరలక్ష్మీం సా తుష్టావ పరయా ముదా, నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే.


YouTube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

14. శరణ్యే త్రిజగద్వన్ద్యే విష్ణువక్షఃస్థలాలయే, త్వయావలోకితః సద్యః స ధన్యః స గుణాన్వితః.

15. స శ్లాఘ్యః సకుటుంబీ చ స శూరః సచ పండితః, జన్మాంతరసహస్రేషు కిం మయా సుకృతం కృతమ్.

16. అత స్త్వత్పాదయుగళం పశ్యామిహరివల్లభే, ఏవం స్తుతా సా కమలా ప్రాదా త్తస్యై బహూన్వరాన్.

17. తతశ్చారుమతీ సాధ్వీ స్వప్నాదుత్థాయ సంభ్రమాత్, తత్సర్వం కథయామాస బంధూనాం పురత స్తదా.

18. శ్రుత్వాతు బాంధవాః సర్వే సాధు సాధ్వితి చాబ్రువన్, తథైవ కరవామేతి తదా గమనకాంక్షిణః.

19. భాగ్యోదయేన సంప్రాప్తే వరలక్ష్మి దినేతథా, స్త్రియః ప్రసన్నహృదయా నిర్మలాశ్చిత్ర వాససః.

20. నూతనై స్తండులైః పూర్ణే కుమ్భే చ వటపల్లవైః. సాయం చారుమతీ ముఖ్యాశ్చ క్రుః పూజాం ప్రయత్నతః.

21. పద్మాసనే పద్మకరే సర్వ లోకైకపూజితే, నారాయణప్రియే దేవి సుప్రీతా భవ సర్వదా.

22. ఇత్యాదిమంత్రైః సకలైరుపచారాన్ యథాక్రమం, కృత్వాతు దక్షిణే హస్తే నవసూత్రం దధుః స్త్రియః.

23. హవిష్యం సఘృతం చైవ వరలక్ష్మ్యై న్యవేదయన్, గంధాదిభిరలంకృత్య సుశీలం వృద్ధభూసురమ్.

24. తస్మై దత్వా వాయనం చ ద్వాదశాపూపసంయుతం, తతో దేవీ సమీపే తు హవిష్యం చక్రు రంగనాః.

25. అథ లక్ష్మీప్రసాదేన ముక్తామాణిక్యభూషితాః, నూపురాక్రాంతచరణా మణి కాంచనభూషణాః.

26. పుత్రపౌత్రైః పరివృతా ధనధాన్య సమృద్ధిభిః, అన్నదానరతా నిత్యం బంధుపోషణతత్పరాః.

27. స్వం స్వం సద్మ సమాజగ్ముర్హస్త్యశ్వరథ సంకులం, అన్యోన్యం కథయామాసుః శ్రుతం చారుమతీముఖాత్.

28. ఇదం సత్యమిదం సత్యం నరో భద్రాణి పశ్యతి, వయం చారుమతీముఖ్యా ఉపలబ్ధమనోరథాః.

29. పుణ్యా చారుమతీ ధన్యా భూయో భాగ్యవతీ చిరం, స్వయం యస్మాన్మహాలక్ష్మ్యా బోధితం హి వ్రతోత్తమమ్.

30. ఇతి చారుమతిం సాధ్వీం తుష్టువుస్తత్ర యోషితః, వరలక్ష్మీవ్రతం నామ తదాది భువివిశ్రుతమ్.

31. ఏతత్తే సర్వమాఖ్యాతం వ్రతానాముత్తమం వ్రతం, య ఇదం శృణుయాద్వాపి శ్రావయేద్వా సమాహితః,

సిద్ధ్యన్తి సర్వకార్యాణి వరలక్ష్మీ ప్రసాదతః.

కథాశ్రవణానికి ముందు చేతిలో అక్షతలు పట్టుకోవాలి. కథ విన్నాక ఈ అక్షతలు అమ్మవారి పాదాల దగ్గర ఉంచాలి, తరువాత శిరస్సున వేసుకోవాలి. అప్పుడు అమ్మవారి అనుగ్రహం మనకి సంపూర్ణంగా లభిస్తుంది.

ఒకానొకప్పుడు భృగుమహర్షి చెప్పిన భవిష్యోత్తర పురాణంలో ఉన్న కథే వరలక్ష్మీ వ్రత కథగా జగత్ప్రసిద్ధికెక్కింది. స్వాయంభువమనువు కాలంలో భృగుమహర్షి విష్ణువక్షఃస్థలం మీద ఎడమ కాలితో తన్నగా, లక్ష్మీదేవి విష్ణువును విడిచిపెట్టి వెళ్ళిపోయింది. అప్పుడు బాధపడిన భృగువు భార్యాభర్తలను విడదీసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా, లక్ష్మీదేవి కోసం కఠోర తపస్సు చేసాడు. అమ్మవారు ప్రత్యక్షమై, తాను భృగువుకు కూతురిగా జన్మిస్తానని వరం ఇచ్చింది. ఆ ప్రకారమే శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం లక్ష్మీదేవి భృగువుకు, ఆయన భార్య ఖ్యాతికి 'భార్గవి'గా జన్మించింది. భృగువునకు కూతురిగా పుట్టింది కనుక ఆమెను భార్గవి అన్నారు. భార్గవిగా అమ్మవారు పుట్టిన వారమే శ్రావణమాసంలో పూర్ణిమకు


You Tube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

ముందు వచ్చే శుక్రవారం. అప్పటి నుండీ అమ్మవారు వరలక్ష్మిగా ప్రసిద్ధికెక్కింది. ఆ తరువాత భృగుమహర్షి భార్గవిని విష్ణువుకి ఇచ్చి పెళ్లి చేసి, సాక్షాత్తు నారాయణుడి కాళ్ళు కడిగి ఆ నీళ్ళు నెత్తి మీద చల్లుకున్నాడు.

కన్యాదానం అయిపోయిన వెంటనే లక్ష్మీదేవికి, నారాయణుడికి మళ్ళీ నమస్కరించి అమ్మా! నువ్వు గొప్ప వరం ఇచ్చావు. నన్ను అనుగ్రహించావు. ఇక మీదట ఈ తిథి, వారం శాశ్వతంగా వరలక్ష్మీవ్రతంగా జగత్ప్రసిద్ధికెక్కాలి. నువ్వు నాకు కూతురిగా పుట్టావు అని ప్రజలు నన్ను తలచుకోవాలి. కాబట్టి పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీవ్రతాన్ని భక్తితో ఆచరించిన వాళ్లకి సకల శుభాలూ ప్రసాదించు, అని ప్రార్థిస్తే అప్పుడు ఆమె అలాగేనని పూజా విధానం వివరించమన్నది. అందుకే ఈ పూజా విధానం అంతా వరలక్ష్మీదేవి కోరిక మీద భృగువు రచించినది కాబట్టి దీనికి భృగుస్మృతి అని కూడా పేరు.

శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. తెల్లవారుజామునే లేచి తలస్నానం చేసి, సూర్యోదయ సమయానికి పూజా సామగ్రిని సిద్ధం చేసుకోవాలి. ముందుగా విఘ్నేశ్వరుని పూజించి, అనంతరం కలశంలో వరలక్ష్మీదేవిని ఆవాహన చేసి, బంగారు, వెండి లేదా మట్టి ప్రతిమను ప్రతిష్ఠించి షోడశోపచారాలతో పూజించాలి. తొమ్మిది గ్రంథులు గల తోరాన్ని పూజించి కుడిచేతికి కట్టుకుని, చేతిలో అక్షతలు ధరించి వరలక్ష్మీ వ్రతకథను శ్రద్ధగా విని, ఆ అక్షతలను అమ్మవారి పాదాల వద్ద సమర్పించి శిరస్సున ధరించాలి. ఇలా ఆచరించిన వారికి సకల శుభాలు కలుగుతాయి. ఈ కథను నైమిశారణ్యంలో సూతమహర్షి శౌనకాది మునులకు ఉపదేశించాడు. భృగుమహర్షి కుమార్తెగా వరలక్ష్మీదేవి అవతరించిన మహిమను వివరిస్తూ, భవిష్యోత్తర పురాణంలో ప్రసిద్ధి చెందిన చారుమతి కథను వివరించాడు.

ఒకసారి కైలాసంలో పార్వతీదేవి, "భూలోకంలో స్త్రీలకు దారిద్ర్యం, కష్టాలు తొలగి సౌభాగ్యసంపదలు కలగాలంటే ఏ వ్రతం చేయాలి?" అని పరమేశ్వరుని అడిగింది. అప్పుడు పరమేశ్వరుడు వరలక్ష్మీ వ్రత మహిమను, చారుమతి చరిత్రను వివరించాడు. మగధదేశంలోని కుండినపురంలో చారుమతి అనే పతివ్రత నివసించేది. భర్తను, అత్తమామలను భక్తిశ్రద్ధలతో సేవిస్తూ, సద్గుణసంపన్నురాలై జీవించేది. ఆమె భక్తికి సంతోషించిన వరలక్ష్మీదేవి ఒక రాత్రి కలలో ప్రత్యక్షమై, "శ్రావణ పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నా వ్రతాన్ని ఆచరించు. నీ కోరికలన్నీ నెరవేరుతాయి" అని పూజావిధానాన్ని ఉపదేశించింది. మెలకువ వచ్చిన చారుమతి తన కలను కుటుంబ సభ్యులకు తెలియజేయగా, వారందరూ సంతోషించి వ్రతం చేయాలని నిర్ణయించుకున్నారు. శ్రావణ శుక్రవారం వచ్చినప్పుడు పూజామందిరాన్ని అలంకరించి, గణపతిని పూజించి, వరలక్ష్మీదేవిని షోడశోపచారాలతో ఆరాధించారు. తొమ్మిది గ్రంథుల తోరాన్ని కట్టుకుని, వ్రతకథ విని, అనంతరం అమ్మవారికి మూడు ప్రదక్షిణలు చేసారు.

మొదటి ప్రదక్షిణతో వారి కాళ్లకు బంగారు పట్టీలు, రెండవ ప్రదక్షిణతో చేతులకు నవరత్నాల గాజులు, మూడవ ప్రదక్షిణతో వారి ఇల్లు ఐశ్వర్యసంపన్నమైన భవనంగా మారి, సమస్త సంపదలు లభించాయి. చారుమతి ఆ ఐశ్వర్యాన్ని


You Tube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official

తనతో పాటు ఇతర ముత్తైదువలతోనూ పంచుకుని, అమ్మవారి అనుగ్రహాన్ని అందరికీ పంచింది. ఆ తర్వాత ప్రతి సంవత్సరం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తూ సుఖసంతోషాలతో జీవించింది.

అప్పుడు శౌనకాది మునులు, "వ్రతదినాన అశౌచం వంటి ఆటంకం కలిగితే ఏమి చేయాలి?" అని అడుగగా, సూతమహర్షి, "పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం సాధ్యం కాకపోతే, శ్రావణమాసంలోని మరే ఇతర శుక్రవారం నాడైనా ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు" అని వివరించాడు.

ఈ విధంగా శ్రద్ధాభక్తులతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన వారికి వరలక్ష్మీదేవి అనుగ్రహం లభించి, ఇహలోకంలో ఐశ్వర్యసౌభాగ్యాలు, పరలోకంలో మోక్షప్రాప్తి కలుగుతాయి. ఈ పవిత్రమైన వరలక్ష్మీ వ్రతకథను శ్రద్ధతో వినిన, చదివిన, ఆచరించిన వారందరికీ సకల శుభాలు కలుగును.

శ్రీ వరలక్ష్మీ మాతకు జయము జయము!

ఇప్పుడు అక్షతలు అమ్మవారి పాదాల దగ్గర ఉంచాలి. కొన్ని తలపై వేసుకోవటానికి వీలుగా ఒక పక్కన పెట్టుకోవాలి. మళ్ళీ నైవేద్యం నిమిత్తం ఒక పండు అక్కడ పెట్టుకోవాలి. నైవేద్యం అయిపోయాక హారతి ఇచ్చుకోవాలి.

<u>నైవేద్యం:</u> శ్లో || అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపివా | యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః || ప్రోక్ష్య, పరిషిచ్య, అమృతమస్తు,

శ్రీ వరలక్ష్మీ దేవ్యై నమః నైవేద్యం సమర్పయామి || శ్రీ వరలక్ష్మీ దేవ్యై నమః కదలీఫలాని నివేదయామి

ప్రాణాయ నమః | అపానాయ నమః | వ్యానాయ నమః | ఉదానాయ నమః | సమానాయ నమః || మధ్యే మధ్యే పానీయం సమర్పయామి ఉత్తరాపోశనం సమర్పయామి . హస్తౌ ప్రక్షాళయామి . పాదౌ ప్రక్షాళయామి . ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి ..

సంతతశ్రీరస్తు సమస్త సన్మంగళాని భవంతు నిత్యశ్రీరస్తు నిత్య మంగళాని భవంతు

వరలక్ష్మీ దేవతాయై నమః కర్పూర నీరాజనం దర్శయామి.

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి. నమస్కరోమి.

నమః పార్వతీ పతయే హరహర మహాదేవ హర.

<u>మంత్రపుష్పం:</u> శ్లో || మహాదేవ్యైచ విద్మ హే వి ష్ణుపత్న్యై చ ధీమహి తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ||

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అనేక సువర్ణ దివ్య వేదోక్త మంత్ర పుష్పాంజలిం సమర్పయామి

<u>ప్రదక్షిణం:</u> శ్లో || యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ తాని తాని ప్రణస్యంతి ప్రదక్షిణ పదేపదే

శ్లో || పాపో ఽహం పాప కర్మాఽహం పాపాత్మా పాప సంభవః త్రాహి మాం కృపయా దేవి శరణాగత వత్సలే

శ్లో || అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష మహేశ్వరి!

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆత్మ ప్రదక్షిణాది సర్వోపచారార్థం అక్షతాన్ సమర్పయామి.

శ్లో || మంత్రహీనం క్రియా హీనం భక్తి హీనం మహేశ్వరి ! | యత్పూజితం మయా దేవి పరిపూర్ణం తదస్తు మే ||

అనయా ధ్యాన ఆవాహనాది అష్టోత్తర శత నామ పూజయా భగవతి సర్వాత్మికే ఏతత్ సర్వం సుప్రీతా సుప్రసన్నా వరదాభవ! ఏతత్ ఫలం శ్రీ వరలక్ష్మీ దేవతా పాదారవిందార్పణ మస్తు.

శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి. అక్షతలు శిరస్సుపై వేసుకుని నమస్కారం చేసుకుని లెంపలు వేసుకోవాలి.

**ఉద్వాసన మంత్రం:** ఓం యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాని ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమానస్సంతే యత్ర పూర్వా సాధ్యాస్సంతి దేవాః

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః యథాస్థానం ప్రవేశయామి

క్షేమార్థే పునరాగమనాయచ

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః సర్వాపరాధాన్ క్షమస్వ

శ్లో || యదక్షర పదభ్రష్టం మాత్రా హీనంతు యద్భవేత్ | తత్సర్వం క్షమ్యతాం దేవి నారాయణి నమోస్తుతే

శ్లో || విసర్గ బిందు మాత్రాణి పద పాదాక్షరాణిచ | న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే తమచ్యుతమ్.

శ్రీ వరలక్ష్మీదేవతాయై నమః సర్వ అపరాధాన్ క్షమస్వ

## కావలసిన సామగ్రి:

- పసుపు, కుంకుమ, వాయనం ఇవ్వడానికి అవసరమైన వస్తువులు
- ఎర్రటి రవిక వస్త్రం, గంధం, పూలు, పండ్లు, ఆకులు, తమలపాకులు, వక్కలు, తోరం కట్టేందుకు దారం
- కొబ్బరికాయలు, దీపపు కుందులు, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన పంచహారతి
- దీపారాధనకు నెయ్యి, కర్పూరం, అగరువత్తులు
- పసుపు గణపతి

## తోరం తయారు చేసుకొనే విధానం:

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని, దానికి పసుపు రాసుకోవాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి ఐదు లేక తొమ్మిది పువ్వులతో ఐదు లేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని పీఠం వద్ద ఉంచుకోవాలి.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు బలం గురోః ప్రవర్ధతామ్ లోకాః సమస్తాః సుఖినో భవంతు


YouTube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official